

శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్      ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయుగలరు


సంపుటి : 05

సంచిక : 10


## నేపథ్యం

## అల్లా మాలిక్


పౌర్ణమి

ఏప్రిల్ 26 , 2021



| | |
|---|---|
| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ ఈ స్పీచ్ లో నిష్కామకర్మ దేనికి ?ఎలా సాధ్యం అవుతుంది, నిష్కామ కర్మ తో పాటు చేయవలసినవి/జరగవలసినవి ఏమిటి అనేవి వివరిస్తున్నారు.<br>http://saimastersevatrust.org/Speeches/SanghaSeva_Upasana.mp3 |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

[redacted]

సర్వ చైతన్య రూపాం తాం ఆద్యాం - విద్యాంచ ధీమహి - బుద్ధిం యా నః ప్రచోదయాత్



సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ సమాధి


**చదువరులకు విజ్ఞప్తి: ఆడియో వినుటకు అండర్లైన్ చేసి వున్న ఆ సెక్షన్ టైటిల్స్ లను క్లిక్ చేయండి.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 3 |
| 2 | శ్రీ సార్ ఆచరణ | 20 |
| 3 | భక్తుల అనుభవాలు | 23 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్ లేఖలు | 27 |


# సంపాదకీయం

**ఓం శ్రీ సాయిరాం**

**"అల్లా మాలిక్" : "శరణాగతి - నిష్కామకర్మ"**

"బాబూ ! మేము మీ కంటిరెప్పల మధ్య బ్రతుకుతున్నాం. మమ్మల్ని ఎప్పుడూ విడిచి పెట్టవద్దు. మీరే మాకు తల్లి, తండ్రి. మీరే ఇక్కడ లేకుంటే మాకు దిక్కెవరు, అన్నది ఒక ముదుసలి. బాబుగారి కళ్ళల్లో తడి మెరసింది. నా గొంతు రుద్దమైంది" అన్నారు శ్రీ భరద్వాజ మాస్టర్ గారు- శ్రీ పాకలపాటి గురువుగారి చరిత్ర లో (పేజీ నెం 13). మరి మన గురువు పట్ల అట్టి

కృతజ్ఞత, శరణాగతి మనం నింపుకుంటున్నామా ? 'అల్లామాలిక్' హృదయగతమైతే, 'విశ్వాసము- శరణాగతి' సహజమవ్వవా ?


'శరణాగతి' అంటే మాస్టారు ఏమని నిర్వచించారో క్రిందటి శీర్షికలు స్మరించుకున్నాం. 'విశ్వాసం' అంటే ఏమిటో ధ్యాన యోగ సర్వస్వం లో ఇలా వివరించారు "విశ్వసించటం అంటే సదా ఆయన స్మరణ లోనే ఉండటం. ఏ ఆలోచన, అభిప్రాయం, ఇష్టం లేకుండా సంపూర్ణంగా ఏది మంచిదో అది చేయిస్తాడని నమ్మి ఉండడం" (పేజి 47). ఆ విధంగా ఉండటం ( విశ్వసించడం) అసలు సాధ్యమా? ఎలా? ఏమైనా ఉదాహరణలు ఉన్నాయా?

శ్రీ మాస్టారి జీవితమే అందుకు ప్రత్యక్ష ఉదాహరణ. ఆచార్యులవారు ఆచరించడమే కాక, ఎందరికో ఆ విశ్వాసాన్ని అనుగ్రహించారు కదా ! శ్రీ సార్ జీవితం లోని లెక్కలేనన్ని సంఘటనలు, సర్వసాధారణంగా జరిపే సంభాషణలలో కూడా, సార్ యొక్క విశ్వాసం, పైన చెప్పిన మాస్టారి నిర్వచనానికి దర్పణంగా ఉందనడంలో అతిశయోక్తి లేదు. సామాన్యులకు


శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి

శ్రీ దత్తాస్వామి

[redacted]

అది సాధ్యమా? బాబుగారితో ఆ ముదుసలి వ్యక్తపరచిన భావంలో ఆ 'విశ్వాసం-శరణాగతి' వ్యక్తం కావటం లేదా?

'నిష్ఠ-సబూరి' లను పోలిన మరో రెండు రూపాయల నాణానికి బొమ్మా-బొరుసుల వంటివి ఈ 'విశ్వాసం-శరణాగతి'. అవి దక్షిణగా సమర్పిస్తే ఆ పై ఆయన (సద్గురువు) మనచేత చేయించే ప్రతి పనీ "నిష్కామ కర్మే". ఈ లోపు చేసే ఏ పనైనా నిష్కామ కర్మ కాజాలదు. దీనినే మాస్టారు ప్రవచనాలలో 'కోతి గుర్తుకు రాకూడదు అని షరతు పెట్టుకున్న తరువాత, ఎలా అది గుర్తు రాకుండా మంత్రం చేయడం సాధ్యం కాదో' అదేవిధంగా ఫలితాన్ని ఆశించకుండా నిష్కామ కర్మ చేయటం సాధ్యం కాదన్నది వివరించారు.

మహాత్ముల నోటి నుండి, కలం నుండీ వెలువడిన ప్రతి వాక్యం మనకు వేద మంత్ర తుల్యాలని, కాలానికి-పరిస్థితులకూ, వ్యక్తుల సంస్కార-సామర్థ్యాలకు తగినట్టుగా వారు సూచించే మార్గాలు ఎప్పటికీ శిరోధార్యాలు, మార్గదర్శకాలు. "సాక్షాత్ భగవత్ స్వరూపులైన గురువు వాక్యాలు మనకు ఇహ-పర శ్రేయస్సును చేకూర్చే మంత్రాలు" అనేది ఈ (శరణాగతి <-> అల్లా

[redacted]

[redacted]

మాలిక్ <-> నిష్కామకర్మ) శీర్షికలో వివిధ మహాత్ముల మాటల ద్వారా గమనిద్దాం. ‘శరణాగతి’ ద్వారా ‘నిష్కామకర్మ’ ఎలా సద్గురువు మనచేత చేయిస్తారు- మనం చేయవలసిన పని ఏమిటి? అనే విషయాలు అవగాహన చేసుకునే ప్రయత్నం చేద్దాం.

మరి మొదట ‘శరణాగతి’ ఎలా సాధ్యం?

(a) తొలుత విశ్వామిత్ర మహర్షి గాయత్రి మంత్రం సృష్టించి మానవజాతికి ప్రసాదించినది మొదలు, (b) వేదవ్యాస మహర్షి ‘దేవీ భాగవతం’ లో సర్వ గాయత్రి ద్వారా, (c) ఇప్పటి జనబాహుళ్యానికి (మాస్టారి మాటల్లో “మంచం మీద నుండి కూడా లేవకుండా, నోటిలో గరాటా  పెట్టి కాఫీ పోస్తే కానీ నిద్రలేవని ఈ తరం వారికి) ఇంకా సులభ శైలిలో శ్రీ భరద్వాజ మాస్టర్ గారు, సార్ సూచించిన (శరణాగతి) మార్గం గురించి స్మరించుకుందాం.

<u>(a) గాయత్రీ మంత్రం:</u>

సద్గురు శ్రీ శివానందమూర్తి గారి మాటల్లో (https://youtu.be/daZJFxQcMNc): మహర్షులు మనకు అన్ని

[redacted]

[redacted]

మార్గాలు ప్రసాదించారు. (i) అద్భుతమైన యోగ మార్గం ప్రసాదించాడు ఒక యోగి! అది కూడా పరమేశ్వరుని ప్రసాదం. (ii) యజ్ఞాలు (తంత్రము), క్రతువులు చేసే మార్గాలు ప్రసాదించారు. అవన్నీ కూడా కష్టతరమైన మార్గాలు.

ఉదాహరణకు (i) యోగములో కుండలిని జాగృతి చేసి, ఇడ-పింగళల్ని నిరోధించి, సుషుమ్నలో ప్రవేశించి, తద్వారా దాని వెనకాల జీవాత్మ పైకి వెళ్లి / ఊర్ధ్వలోకాలను చూసి యోగాన్ని ఎవరు అభ్యసిస్తున్నారు? మొదటి step చేయడానికే తీవ్రమైన సాధన చేయాలి! అంటే ముందు ఆహారాన్ని, ఇంద్రియాలను గుప్పిట్లో పెట్టుకోవాలి. పంచేంద్రియాలు misbehave చేయకూడదు. కోరిక ఉండకూడదు. కామక్రోధాలు జయించాలి. ఆ తర్వాత యోగం సిద్ధిస్తుంది. కామక్రోధాలనే జయించని వాళ్ళు యోగసాధనకు వెళ్లడమనేది వారికి ప్రమాదహేతువు. మంచిది కాదు. యోగం సాధించడానికి అపారమైన నిగ్రహం ఉండాలి. కీర్తికాంక్ష కానీ, ప్రతిఫలాపేక్ష కానీ, పక్షపాత దృష్టి కానీ, కామ క్రోధాల చేత ఇలాంటి పనులు చేయ్యకూడదనే నియమంతో ఉండాలి. ఈశ్వరాజ్ఞ చేత నిర్మాణమై


[redacted]


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

[redacted]

లోకాన్నంతా పరిపాలించుచున్న ఒక మహాశాసనం- కర్మఫలం, పునర్జన్మ, దీంట్లోంచి రావడం అనే ఒక మహా శాసనాన్ని గౌరవించాలి. మనం వేలుపెట్టగలం కదా, అని పెట్టడం కాదు. దాన్ని శిరసావహించి గౌరవించాలి. దానికి వ్యతిరేకంగా వెళ్ళకూడదు. అందరూ అది సాధించలేరు. కాఫీ చల్లారి పోయినది ఇస్తే కొట్టినంత పని చేస్తారు! గెస్ట్ హౌస్ లో నా వద్ద ఒక వైద్యుడు ఉండేవాడు. అంతకు ముందు రాత్రి నాతో సంభాషణ చేశాడు. ఇంద్రియ నిగ్రహం అంటే ఏమిటి ? ఎలాగా? అని. చల్లారిపోయిన కాఫీ ఇచ్చిన వాడి మీద పెద్దపులిలా పడి కరిచాడు. దానిని కంట్రోల్ చేసుకోండి సార్ అన్నాను! Yes, Yes, you are right అన్నాడు. వాన్ని చంపేయడానికి సిద్ధపడ్డాడు- కాఫీ చల్లారిందని; నాతో తత్వజ్ఞానం మాట్లాడాడు! యోగంలో సృష్టిరహస్య పరిజ్ఞానం ఉన్నది- ప్రత్యక్ష అనుభవం తో చూడడానికి. [ఈ కాలానికి సులభమైన మార్గం: భగవంతుడు సర్వాంతర్యామి, నీ అంతర్యామి, ఎక్కడంటే అక్కడ ఉన్నాడు ఉద్ధరించడానికి. దయామయుడు. ఆయన దగ్గరకు వెళ్ళు, ఆయనను శరణుపొందు అని చెప్పడమే కానీ, అందరూ యోగం చేస్తారా? యోగం

[redacted]

చేసే కాలమా ఇది? “చాలదా నీ నామంబు ఒక పరి పలుకంగ? పలుమారు, పలుమారు పలుకవలెనా?”].

(ii) విశ్వామిత్రుని కాలానికి గాయత్రి లేదు. యజ్ఞాలు, క్రతువులు చేస్తున్నారు. అప్పటిదాకా బ్రహ్మలోకానికి వెళ్ళడానికి బ్రహ్మను ప్రార్థించే అధికారం మనుషులకు లేక క్రిందిలోకాలలో ఉన్న దేవతలను ప్రార్థించి, వారనుగ్రహిస్తే ఊర్ధ్వలోకాలకు వెళుతూ, అక్కడివారు పంపిస్తేనే పైకి వెళుతూ.......... సామాన్యులకు ఎవరికైనా బ్రహ్మలోక ప్రాప్తినిచ్చేందుకు గాయత్రీ మంత్రాన్ని సృష్టించారు శ్రీ విశ్వామిత్ర మహర్షి! దానిద్వారా ప్రతి వారికీ ద్విజత్వాన్ని (రెండవ జన్మ) - మన బుద్ధులను ఆయన (భగవంతుడి) వైపు నడిపించమని ప్రార్ధించడం ద్వారా బ్రహ్మాన్ని చేరుకునే మార్గాన్ని ప్రసాదించారు విశ్వామిత్ర మహర్షి. ఏ క్రతువుల మీద ఆధారపడలేదు. ఎంతటి సృష్టికర్తండి విశ్వామిత్రుడు? అతిక్లిష్టమైనటువంటి, కష్టభూఇష్టమయిన- అందరికీ సాధ్యం కానటువంటి యజ్ఞముల ద్వారా బ్రహ్మలోకానికి వెళ్లడం కంటే, అక్కడి ఛందస్సు ఇక్కడికి పిలిపించాడు. అక్కడ బ్రహ్మ లోకాలలో, తపో లోకాలలో వారి అనుమతి కూడా

[redacted]

[redacted]

తీసుకువచ్చాడు. ఆ ఛందస్సును (గాయత్రీ ఛందస్సు) ఇక్కడి దాకా పంపిస్తారు. ఆ నిచ్చెన అక్కడి నుంచి ఇక్కడ దాకా వేసి సామాన్యులు అందరూ వెళ్ళేలా మార్గం ఏర్పరిచారు.

(b) సర్వ గాయత్రీ మంత్రం

శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారి మాటల్లో (https://youtu.be/ABbGBaBG0VQ): వ్యాసమహర్షి 'దేవీ భాగవతం' ప్రారంభంలో ఇచ్చిన గాయత్రీ మంత్రం-

"సర్వ చైతన్యరూపాం తాం, ఆద్యాం విద్యాంచ ధీమహి, బుద్ధిం యానః ప్రచోదయాత్".


ప్రతి పురాణ ప్రారంభం వలే 'దేవీ భాగవతం' సృష్టి ఆది అవస్థ గురించిన ప్రస్తావన నుండి ప్రారంభమైంది. పరమాత్మ సృష్టించాలని సంకల్పించుకోగానే మొట్టమొదట ఆ చైతన్యం అనంతమైన నారాయణునిగా వ్యక్తమై, ఆయన నాభికమలం నుండి బ్రహ్మదేవుడు ఉద్భవించాడు. ఆయనకు సృష్టి చేయాలని సంకల్పం వచ్చింది. మళ్ళా అసలు నేను ఎక్కడ నుండి వచ్చాను? అనే ఆలోచన వచ్చింది. చుట్టూ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

[redacted]

పరిశీలించాడు. ఆయనకు ఏమీ తోచలేదు (తెలియలేదు). వెంటనే మౌనంగా కూర్చుని- ధ్యానంలోకి వెళ్ళాడు. ధ్యానంలో ప్రణవ శబ్దం మనస్సులో స్ఫురించింది. ఆ ఓంకారాన్ని అనుకుంటూ ధ్యానంలో కూర్చున్నారు. అప్పుడు అనుగ్రహం వల్ల తన మూలం ఏమిటో చూడగలిగారు. ఒకాయన చతుర్భుజాలతో శంఖ చక్ర గదా పద్మములు ధరించి యోగనిద్రలో ఉన్నాడు. ఓహో! నేను యోగనిద్రాముద్రితుడైన నారాయణుని నాభికమలం నుండి వచ్చానన్నమాట అనుకున్నాడు. ఈలోపు ఇద్దరు రాక్షసులు ఉత్పన్నమయ్యారుట! ఎక్కడినుండి? నిద్రపోతున్న నారాయణుని చెవిరంధ్రంలోని మాలిన్యం ద్వారా వచ్చారుట. 'మధు-కైటభులు' అనే ఇద్దరు రాక్షసులు (Negative Forces). వస్తూనే (రాక్షసుల లక్షణం: restlessness) చుట్టూ చూస్తే నీరు తప్పించి ఏమీ కనిపించడం లేదు. వారికి ఎవరితోనైనా యుద్ధం చేయాలనిపిస్తోంది. ఒక మగాయన ఉన్నాడు కానీ పడుకొని ఉన్నాడు. ఆయనతో యుద్ధం చేయటంకోసం లేపడానికి ప్రయత్నంచేశారు, కానీ యోగనిద్రలో ఉన్న నారాయణుని లేపలేకపోయారు. ఇంకెవరైనా ఉన్నారేమో అని పైకి చూస్తే


[redacted]


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

చతుర్ముఖ బ్రహ్మ గారు కనిపించడంతో వారిని ఇబ్బంది పెట్టడం మొదలు పెట్టారు. బ్రహ్మ గారు నారాయణుని వైపు చూసి "స్వామీ మీరెవరోకానీ లేచి, నన్ను ఇబ్బంది పెడుతున్న వీరి పని చూడండి" అని మొరపెట్టుకున్నారు. కానీ నారాయణుడు లేవలేదుట. అప్పుడు మళ్ళీ బ్రహ్మగారు ధ్యానం చేయడం మొదలు పెట్టారు. ఈయన నిద్రపోతున్నాడంటే ఆలోపల నిద్రగా ఉన్నది ఎవరు? ఆలోచించాడు (నిద్రపుచ్చే దెవరు ? నిద్ర లేపే దెవరు ? అదే చైతన్యం). ఈ నారాయణుని నిద్ర రూపంలో ఉన్న శక్తిని / చైతన్యాన్ని / యోగనిద్రని ప్రార్థించడం మొదలుపెట్టాడు. ఆయన ప్రార్థిస్తూ ఉంటే ఆ తల్లి నారాయణుని శరీరాన్ని విడిచిపెట్టి వచ్చింది. ఎలా ఉంది అంటే- మేను ఇంద్రనీలమణివంటి కాంతితో మెరిసిపోతూ, పది చేతులు, పది కాళ్ళు విస్తారమైన శక్తితో, కాంతితో మెరిసిపోతున్నదా జగన్మాత. ఆ తల్లి పేరు మహాకాళి. ఆమె దర్శనమవగానే బ్రహ్మగారు "అమ్మా! నమస్కారం" అని నమస్కరించారు. అమ్మ బయటకు రాగానే విష్ణువు లేవడంతో, మధుకైటభులు బ్రహ్మను వదిలేసి విష్ణువుతో యుద్ధానికి వెళ్లారు. చాలాసేపు యుద్ధం చేశారు. ఇది గమనించిన బ్రహ్మ "అమ్మా, ఎంతసేపు ఈ యుద్ధం?

దీనికి అంతూ, పొంతూ లేదా?” అని అడిగారు (అంటే ఇప్పటికి ఆయనకు అర్థమైపోయింది. ఏం కావాలన్నా ఆమెను అడిగితే సరిపోతుందని. ఎందుకంటే ఆవిడ బుద్ధులను ప్రేరేపించే తల్లి కదా! అందరి బుద్ధులూ ఆవిడ చేతులలో ఉన్నాయి కాబట్టి, ఒకటి చేసిపెట్టమని కానీ, చెయ్యద్దనికానీ ఎవరి కాళ్ళు పట్టుకోనక్కరలేదు. ఆవిడ పాదాలు పట్టుకుంటే చాలు. వాడి బుద్ధిని కూడా నీకు అనుకూలంగా మార్చగలదు ఆతల్లి! “ధియోయోన: ప్రచోదయాత్” - “బుద్ధిం యానః ప్రచోదయాత్”).

వెంటనే అమ్మవారు ఏ ప్రేరేపణ చేశారోకానీ ఆ రాక్షసుల ఇద్దరికీ బుద్ధి మారిందట. విష్ణువుని చూసి వాళ్లు అంటున్నారు: ఇతడు పాపం మనతో చాలాసేపటినుండి యుద్ధం చేస్తున్నాడు, మనం ఇద్దరం ఆయన ఒక్కడు; జాలి వేసింది విష్ణువు మీద! “ఇంత కష్టపడుతున్నాడు కదా, కనుక ఈయనకు ఏమైనా వరం ఇద్దామా?” అనుకున్నారు. “నీకు ఏం వరం కావాలో కోరుకో” అన్నారు మధుకైటభులు. “నా చేతిలో మీరిద్దరూ చావాలి” అని వరంకోరాడు విష్ణువు. వారిద్దరూ ఆలోచించుకుని వచ్చి “ఒక షరతుతో నీకు ఆ వరాన్ని ప్రసాదిస్తున్నాము. అదేమిటంటే నీరు లేని చోట మమ్మల్ని

చంపు” అన్నారు. అప్పటికి నీరు తప్ప మరొకటి లేదు సృష్టిలో! అంతా జలమయమై ఉంది. వెంటనే విష్ణువు తన శరీరాన్ని పెంచి, రెండు చేతులతో మధుకైటభులను పట్టుకుని, తన రెండు తొడలపై పెట్టుకొని వారిని సంహరించాడు. బ్రహ్మ, విష్ణువులు అమ్మవారికి నమస్కరించారు. ఆమె అంతర్ధానమైంది. బ్రహ్మ, విష్ణువులిద్దరే మిగిలారు. బ్రహ్మ, విష్ణువుకు నమస్కరించి “ఇప్పుడు మనం ఏం చేయాలి?”. “బుద్ధిం యా నః ప్రచోదయాత్” ఆమెనే ప్రార్థించారు. బ్రహ్మ ధ్యానము చేస్తుంటే ఆయన కనుబొమ్మల ముడిలోనుండి రుద్రుడు బయటకు వచ్చాడు (అంతకుముందు ఉన్నాయనే- అమ్మను ధ్యానించడంతో బయటకు వచ్చాడు). ముగ్గురు కూర్చున్నారు, మనమేం చేయాలి? “నేను ప్రార్థిస్తే ఏ తల్లి అయితే ఆయనలోంచి నిద్రా రూపిణిగా - కాళీగా వచ్చిందో, ఏతల్లి ప్రేరణ చేత మధుకైటబులు సంహారం జరిగిందో, ఏ తల్లి మెలుకువగా ఉంటూ విష్ణువులో శక్తిగావుండి సంహారం చేసిందో, ఆ తల్లినే ప్రార్థన చేద్దాం!” అనుకుని ముగ్గురూ (త్రిమూర్తులు) కలిసి అత్యద్భుతమైన ప్రార్థన చేశారు (‘దేవి భాగవతం’ లో ఆ ప్రార్థనా శ్లోకాలు విశేషంగా ఉంటాయి).

[redacted]

వారు ఆ విధంగా ప్రార్థన చేస్తుంటే, ఒక పెద్ద విమానం తనంత తానుగా వచ్చింది. దానిని చూస్తున్న త్రిమూర్తులకు ఒక వాక్కు వినబడింది "మీరు ఈ విమానం ఎక్కండి, ఇది ఎక్కడ ఆగితే అక్కడ దిగండి. మధ్యలో దిగే ప్రయత్నం చేయకండి". బ్రహ్మ విష్ణు రుద్రులు ముగ్గురూ ఒకరిని ఒకరు చూసుకొని విమానం ఎక్కారు. శ్రీఘ్రమే అది వాయువేగంతో పైకి వెడుతుంటే, వారు కనిపించే దృశ్యాలు చూస్తూ ప్రయాణిస్తున్నారు. అలా క్రమక్రమంగా వెళ్తుంటే వారికి ఒక ఆశ్చర్యకరమైన దృశ్యం కనిపించిందట. కొంతదూరం వెళ్ళాక అత్యద్భుతమైన ఒక లోకం కనబడింది. ఆలోకంలో పద్మంలో నాలుగు ముఖాలతో బ్రహ్మదేవుడు కనిపించాడు. ఎవరికీ? బ్రహ్మదేవుడికి! విమానంలో బ్రహ్మ తన ముఖాలను తడిమి చూసుకుంటుండగా, విష్ణు-రుద్రుడు కూడా ఎంతో ఆశ్చర్యంతో అక్కడ బయట కనిపిస్తున్న బ్రహ్మను వీరితో ప్రయాణం చేస్తున్న బ్రహ్మనీ చూసి ఆశ్చర్యపోతున్నారు. విమానం ఆగకుండా ఇంకా ప్రయాణిస్తూనే ఉంది. ఇంకా పైకి వెళ్ళాక మరొక అత్యద్భుతమైన లోకం అక్కడ ఆదిశేష పర్యంకం పై శయనించి చతుర్భుజాలతో శంఖ చక్ర గదా పద్మాలతో ఒకాయన

[redacted]

ఉన్నాడు. ఈ విష్ణువు ఇక్కడ, ఇంకొక విష్ణువు అక్కడ. మళ్ళా విమానం ఆగకుండా పైకి వెళ్లాక అక్కడ కైలాసంలో పార్వతి-రుద్రుడు కనిపించారు, ఇక్కడ విమానంలో ఒక్క రుద్రుడే కూర్చుని ఉన్నాడు. ముగ్గురూ ఆశ్చర్యం తో చూస్తూ ఉండగా మళ్ళీ విమానం వేగం పుంజుకుని ఇంకా పైకి వెళ్ళిపోయింది.


[ఒక్క మేడిపండులో ఎన్నో పురుగులు ఉంటాయి. ఆ పురుగులు ఎలా ఆలోచిస్తాయో ఊహిద్దాం! దానిలోని ఆ పురుగులకు ఆ ఒక్కపండు తప్ప వేరే ప్రపంచం లేదనుకుంటాయి. వాటిలో, వాటి సామాజిక వ్యవస్థ- leader, సైన్యం అంతా ఉంటుంది. ఆ పురుగుల ప్రపంచమంతా ఆ పండే ! అలా ప్రతీ పండులో పురుగులు ఉంటాయి (అదే బ్రహ్మాండం). ఆ (బ్రహ్మాండాలన్నీ (పండ్లన్నీ) దేని మీద ఆధారపడి ఉన్నాయి? చెట్టు మీద ఆధారపడి! ఆ చెట్టు నుండి వచ్చే రసంతోనే ఈ పండ్లన్నీ బ్రతుకుతున్నాయి. ఇన్నిపండ్లుకు ఆధారపమయింది చెట్టు. ఈ తెలివి ఎవరికి ఉంటుంది? సముద్రంలో పుట్టి, ఆ నీళ్లలోనే బ్రతుకుతూ ఈత కొట్టే చేపకి, ఆ సముద్ర జ్ఞానం ఉండాలని లేదు. భగవంతుడి వలన, భగవంతునిలో బ్రతుకుతున్న


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

[redacted]

మనకూ భగవంతుని జ్ఞానం ఉండాలని ఉందా? బ్రహ్మాండాలు మేడిపండ్లులా ఉంటే, అలా ఈ పళ్లన్నీ కలిగిన ఒక మహా మేడి చెట్టులా వుంటుంది అమ్మవారు. “అనేక కోటి బ్రహ్మాండ జనని”. ప్రతి బ్రహ్మాండం నుండి, మనలో ఉండే ప్రతి కణానికీ (cells), సృష్టి స్థితి లయలు ఉంటాయి! అది ఒకశక్తి వల్లనే జరుగుతోంది. మనం నిద్రలేచేది, పడుకునేది, నడిచేది, ఆ ఒక్క శక్తి వల్లనే. అదే మూడు రకాలుగా పనిచేస్తుంది].

ప్రతి బ్రహ్మాండంలోని త్రిమూర్తులను చూస్తూ, ఆశ్చర్యపోతూ, విమానంలో ప్రయాణం చేస్తున్న త్రిమూర్తులు ఇవన్నీ దాటి ఒక అత్యద్భుతమైన లోకానికి చేరుకున్నారట. ఈ లోకాలన్నింటికీ మూలమైన (‘సర్వ చైతన్య రూపాం’) లోకానికి విమానం చేరుకొని ఆగింది. ఆ లోక వర్ణన, ఎవరు దర్శనమిచ్చారు, తరువాత ఏం జరిగింది అనేది శ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారి మాటల్లో (పైన ఇచ్చిన లింకు ద్వారా) వినగలరు.

[ఒకడు తిరుగుతున్న ఫ్యాన్ ఆపడానికి స్టూల్ వేసుకొని రెక్కలు పట్టుకొని ఆపడానికి ప్రయత్నించాడు. మరొకడు తిరగకుండా స్థిరంగా ఉన్న స్విచ్ ఆఫ్ చేసి ఫ్యాను ఆపాడట]. అదేవిధంగా అనేకానేక మార్పులకు ఆధారమై,



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

[redacted]

ఏ మార్పు చెందని సర్వ చైతన్యరూపమైన భగవంతుని '<u>శరణు పొందితే</u>', ఆ శక్తి  మన బుద్ధులను, ఇతరుల బుద్ధులను ప్రేరేపించి నడిపించడము- గాయత్రీమంత్రార్థము మరియు ఉపాసన.

పై రెండు సందర్భాలలో మానవజాతికి అప్పటిదాకా ఉన్న క్లిష్టమైన మార్గాలని అనుసరించి మాత్రమే పొందగలిగే ఫలితాన్ని/స్థితిని, భగవంతుని శరణుపొందడం ద్వారా ఎలా ఆయన అనుగ్రహం పొంది ఆయనను చేరవచ్చో తమ తపశ్శక్తిని ధారపోసి లోకహితం కోసం సులభ మార్గాలను మహర్షులు అందిస్తూ రావడం చూశాం.

(c) మాస్టారు చూపిన శరణాగతి మార్గం

శ్రీ మాస్టారు వ్రాసిన 'సాయినాథ పూజ' పుస్తకంలో 'ఉదయ ప్రార్థన' (http://saibharadwaja.org/books/readbook.aspx?book=Sainatha-Pooja&page=1) హృదయగతం అయితే కానీ వారు మనకు సూచించిన సాయి మార్గం అర్థం కాదు అనిపిస్తుంది.

శ్రీ సార్ ఒక సందర్భంలో ఇలా చెప్పారు "నిస్సహాయుడనై  నీ పాదములను ఆశ్రయించాను. నా సర్వ బాధ్యతలు నీవే ప్రభు. మాయ నా దరికి చేరకుండా

[redacted]

[redacted]

మీరే చేయాలి. నా బహిరంతరముల యందున్న మిమ్ములను అనుక్షణం గుర్తించుచూ మీ ఆజ్ఞలు తు.చ. తప్పక పాటించేటట్లు నాకు శక్తిని ప్రసాదించు ప్రభు. అని క్లుప్తంగా చెప్పుకో. హృదయపూర్వకంగా చెప్పు. ఆ ప్రార్థనలో నీ సాధనలో వచ్చే ఇబ్బందులు, సమస్యలు అన్ని వారికి విన్నవించుకో! అది సజీవ ప్రార్ధన అవుతుంది".

మరొక సందర్భంలో ప్రార్ధన ఇలా చేయమని సూచించారు: "నన్ను మనిషిగా పుట్టించావు. ఏమి చేయాలో తెలియదు. నా ద్వారా నీ సంకల్పం ఏమిటో నెరవేర్చుకో. నేను నీ సంకల్పాన్ని నెరవేర్చేటట్లు నన్ను అనుక్షణం నడిపించు తండ్రీ" అని హృదయ పూర్వకంగా ప్రార్ధించు. "అన్నీ ఆ సాయినాధుడే చేయిస్తాడు. రోజు మినిమం పది లేక పదిహేను నిమిషాలు పూజ ఏ మారకుండా చేస్తూ, 'ఇదంతా నీ సేవే బాబా. నీ సేవ నేను క్షుణ్ణంగా నీవు మెచ్చుకునేటట్లు చేసేటట్లు చేయి అని ప్రార్థిస్తూ ఉండు. సర్వం వారే చూస్తుంటారు. సాయి సర్వం సమకూరుస్తారు.

[redacted]

[redacted]

ఈ కాలానికి అనువైన మార్గంగా భరద్వాజ మాస్టారు, సుబ్బరామయ్య సార్లు సద్గురు శరణాగతి చేసి చూపించినందుకు, వారి అనంత కరుణకు, కృతజ్ఞులమై ఆ మార్గంలో నడిపించమని ప్రార్థిద్దాం!

**శ్రీ సార్ ఆచరణలో "అల్లా మాలిక్" : "శరణాగతి - నిష్కామకర్మ" మిళితమైన సందర్భాలను స్మరించు కొందాము:**

1) శ్రీ సార్ "మాష్టారి బోధామృతం" లో "సిద్ధ్య - సిద్ధ్యో  సమోభూత్వా సమత్వం యోగఉచ్యతే" అన్నది నిష్కామ కర్మకు ఏసిడ్ టెస్ట్ అని చెబుతారు.

శ్రీ సార్ మాష్టారి సహచర్యంలో ముఖ్యంగా మనకు కనపడేది "సేవ". మాష్టారి దర్శనార్థం వచ్చి ఉండిపోయే ఎందరికో రోజూ వండి పెట్టటం. నిర్మాణాలకు ఎంతో ప్రయాసతో నీరు చేది క్యూరింగ్ కు పోయటం వద్దనుండి మాష్టారి సన్నిధిలో ఆవరణంలో వేచి ఉండి ఏ పనికి సూచన అందితే అది చేస్తుండటం. ఇలా చేస్తున్న సేవను ఇతర మాష్టారి భక్తులు చాల తక్కువ రకం సాధనగాను, అసలు సాధన  -సేవ గాను కూడా గుర్తించక విమర్శిస్తున్నా శ్రీ మాష్టారిని మెప్పించేలా, పై ఏసిడ్ టెస్ట్ కు  నిలిచి

[redacted]

[redacted]

కొనసాగించడంలో  నిష్కామ కర్మ ఎలా చేసారో చేయాలో మనకు తెలుస్తుంది.

2. "చిన్న -చిన్న పుస్తకాలగా స్వామి లీలలను సేకరించి ప్రచురించు - అవి ఎక్కడ చదవబడతాయో అక్కడల్లా సత్సంగం చేసినట్లు" అన్న శ్రీ మాష్టారి సూచనను అనుసరించి శ్రీ సార్ ఎన్నో రచనలు సాగించారు. ఎందరికో విరివిగా ఉచితంగా కుడా పోస్ట్లో పంపేవారు. అయితే ఈ ప్రచురణలకు సేవకు వెంకయ్య స్వామి ఇతర సేవకులలో కనీస గుర్తింపు కాదుకదా కినుక భావం కూడా కనిపిస్తుంది. కమిటి మెంబెర్ గా శ్రీ సార్ ఉండటం ఇతర మెంబెర్స్ కు ఇష్టం లేకపోవటం, వెంకయ్య స్వామి పూజారిగా గుర్తింపు లేకపోగా - నెపంతో తీసివేయటం మొదలగునవి శ్రీ సార్ కు, ఇతర సేవకులు ఇచ్చిన మర్యాదలను తెలుపుతాయి. శ్రీ సార్ చింతన, దృష్టి ఎప్పుడు వీని పై లేకుండా అజ్ఞాతంగానే శ్రీ స్వామి సన్నిధిలో శ్రీ స్వామి ని మెప్పించేలా సేవలో నిలవటం శ్రీ సార్ శరణాగతి, గురు సేవ, నిష్కామకర్మలకు గీటురాళ్ళు. సద్భక్తునిగా మార్గ దర్శకాలు.

[redacted]



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దుర్గాస్వామి

3. భరద్వాజ మాష్టారు వ్రాసిన సాయి లీలామృతము ఫస్ట్ ఎడిషన్ భక్తులకు లభ్యం కావటం లేదని కొందరు శ్రీ సార్ కు విన్నవించుకోగా సార్ తమ స్వంత డబ్బుతో "సాయి భరద్వాజ ట్రస్ట్" పేరుపై అచ్చు వేయగా - అది సాయి భరద్వాజ ట్రస్ట్ కు ఇష్టం లేక అలివేలు అమ్మగారు "నా మీద గౌరవం ఉంటే వాటిని తెచ్చి ఇక్కడ పెట్టమని" లెటర్ వ్రాయగా శ్రీ సార్ 60,000 Rs ఖర్చు తో ప్రచురించిన ఆ పుస్తకాలు అన్నీ మారుమాట లేకుండా అమ్మగారికి చేర్చటం (ఆ డబ్బు తిరిగి ఇస్తారా? నేను మంచి పనే కదా చేసింది మొ|| ఆలోచన కానీ, ఏ కంప్లైంట్స్ కాని లేకుండా ఉండటం) శ్రీ సార్ నిష్కామ కర్మకు మరో మచ్చుతునక.


4. మాష్టారి భక్త సమ్మేళనం 2007లో నిర్వహిస్తామని శ్రీ సార్ ప్రకటించారు. ఈ ప్రకటనకు మూలం ఒక సత్సంగంలో శివరత్నం ద్వారా స్వామి సందేశం. సమ్మేళనం డిస్కషన్ వచ్చినప్పుడు "సార్ ఒకసారి సమ్మేళనం ఎలా చేయాలో మనమే ఎందుకు చేసి చూపకూడదు?" అన్న మాట రావటం, స్వామి ఆదేశంగా మొదలిడి ఆరంభించారు. "మాష్టారు బోధించిన సాధనా మార్గము, దాని ఆచరణలో ఎదురయ్యే ఇబ్బందులు, వాటిని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

[redacted]

అధిగమించుటకు మాస్టారి సూచనలు" పై సమ్మేళనంలో మాట్లాడదలచినవారు, చర్చించదలసిన విషయాలను వ్రాసి పంపమని సమ్మేళనానికి 6 నెలల ముందే సమ్మేళనంలో ఇతర మాస్టారి భక్తులందరికీ పాంప్లేట్ ద్వారా ఆహ్వానం పంపారు. ఎవ్వరు వ్రాయక పోవటంతో వ్రాసిన ఒకరితోను మాట్లాడించి, శ్రీ మాస్టారి రికార్డెడ్ స్పీచ్ లతోను, కొద్ది మహాత్ముల సంభాషణలతో సమ్మేళనం జరిగింది. కొందరు పెద్దలైన ఇతర మాస్టారి భక్తులకు అది నచ్చక పోగా వారు శ్రీ సార్ ను బాహాటంగానే తిట్టడం, విమర్శించటం జరిగింది. శ్రీ సార్ "సమ్మేళనం చేసేది, చేయించినది శ్రీ మాస్టారే" అని సమ్మేళన వేదికపై చెప్పిన మాటనే పూర్తిగా ఆచరణలో నిలిపి ఎవ్వరిని, తనను నిందించక ఉండటం అప్పుడు శ్రీ సార్ తో ప్రత్యక్షంగా ఉన్న అందరికీ ఆచరణాత్మక భోధ. "శరణాగతికి-నిష్కామ కర్మ" కు అనుభవైక భాషణ.

## భక్తుల అనుభవాలు

ఓం శ్రీ సాయిరాం

ఓం నారాయణ ఆదినారాయణ


[redacted]


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## అల్లా మాలిక్: శరణాగతి-నిష్కామ కర్మ

చెన్నై నుండి బట్టు శ్రీరామకృష్ణ తన అనుభవాల్ని ఇలా వివరిస్తున్నాడు:


2014సెప్టెంబర్ లో SIR దగ్గరకు వెళ్ళినప్పుడు “మా ఆఫీస్ తరపున నాకు Car శాంక్షన్ చేయలేదని, కనుక ఏదైనా సెకండ్ హ్యాండ్ Car కొనాలి అనుకుంటున్నాను” అన్నాను. అప్పుడు సార్ ఒక సంవత్సరం ఆగితే శాంక్షన్ చేయరా అన్నారు. బదులుగా నేను “నాకు ప్రమోషన్ వస్తే Car శాంక్షన్ అవ్వచ్చు. కానీ నాకు ప్రమోషన్ వస్తుంది అని నమ్మకం లేదు” అన్నాను. అప్పుడు సార్ “నీవు వెళ్లి స్వామికి చెప్పుకో, ప్రమోషన్ ఇస్తారు” అన్నారు. నేను వెంటనే సాయి మాస్టర్ నిలయంలో స్వామి పటం ముందు నిలబడి “నాకు ఎలాంటి నమ్మకం లేదు. కానీ సార్ చెప్పారు కాబట్టి వచ్చాను” అని నమస్కారం చేసుకుని, 3 ప్రదక్షిణలు చేసి వెళ్ళిపోయాను. నిజంగానే next year 2015 లో ప్రమోషన్ కి ఇంటర్వ్యూ కాల్ వచ్చింది. కుదిరిన విశ్వాసంతో ఇంటర్వ్యూకి వెళ్లేముందు “సార్! నాకు ఏది మంచిదో అది చేయండి. మీరు ఏమి చేసినా నాకు సంతోషమే” అని వెళ్లాను. అంతే ఇంటర్వ్యూ ప్యానెల్ లో వాళ్ళు “ ఇప్పటికే చాలా ఆలస్యం చేశాము. నీకు వెంటనే ఇస్తున్నాము” అని నేరుగా నాకే చెప్పి ప్రమోషన్ ఇచ్చేశారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

ఆ next year 2016 లో కొత్తగా పెట్టిన Digital Team కోసం నాతో సహా ఐదుగురిని ఇంటర్వ్యూకి పిలిచారు. అప్పుడు కూడా " సార్ నాకు ఏది మంచిదో అది చేయండి మీ ఇష్టం" అని వెళ్లాను. ఇంటర్వ్యూలో గొప్పగా ఏమి చెప్పలేకపోయాను. అందుకే ఖచ్చితంగా సెలెక్ట్ కాను అనుకొని కూడా సంతోషంగానే ఉన్నాను. ఆశ్చర్యంగా మర్నాటికి నన్ను మాత్రమే సెలెక్ట్ చేశారు అని తెలిసి ఆశ్చర్యంతో ఉబ్బి తబ్బిబ్బు అయ్యాను. నిజానికి మిగతా వాళ్ళకి నాకన్నా మంచి టాలెంట్ ఉన్నాగాని, నేను సెలెక్ట్ అవడం కేవలం సార్ కృపయే.

2019 May నెలలో సినిమాకి వెళ్లాలని బాగా కోరిక కలిగి టికెట్స్ బుక్ చేసుకున్నాను. కానీ తర్వాత SIR పర్మిషన్ తీసుకోలేదని గుర్తొచ్చి, అనుమతి కోసం చీటీలు వేశాను. "**వద్దు**" అని వచ్చింది. దాంతో సినిమాకి వెళ్లలేదు. కానీ అప్పటికే దాదాపు 5-6 సంవత్సరాల నుండి సినిమాహాలు కి వెళ్లలేదు. ఇప్పుడు కూడా ఆపేసరికి ఉక్రోషం వచ్చి సార్ ని తిట్టుకుని "నాకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు. కనీసం సినిమాకి కూడా పంపరు. ఇంతా చేసి ప్రమోషన్ ఇప్పిస్తారా? అదీ లేదు" అనుకున్నాను. తర్వాత మర్చిపోయాను. 2-3 నెలల్లో నా ప్రమోషన్ లెటర్ చేతికి ఇచ్చారంటే SIR ఎంతలా మనల్ని కాపాడుతూ నడిపిస్తున్నారో కదా.

[redacted]

మరోసారి నేను షేర్ మార్కెట్ లో షేర్లు కొనడం అమ్మడం చేస్తున్నాను మంచి లాభాలు కూడా వస్తున్నాయి అంటే “అవన్నీ మనకెందుకు అయ్యా” అన్న ఒక్క మాటతో సార్ నన్ను ఆ పిచ్చి లో నుంచి బయట పడేశారు. ఈ విధంగా సార్ నన్ను సినిమాలు, ఎక్కడపడితే అక్కడ తినడం, మాంసాహారం, కాఫీ వంటి అలవాట్లు మాన్పించడమే కాక, ఎన్నో ప్రమాదకరమైన వ్యామోహాలు నుండి కూడా తప్పించి సంస్కరిస్తున్నారు.

మన ఇష్టాఇష్టాలు వీలైనంతగా తగ్గించుకొని సార్ / భగవంతుని ఇచ్ఛానుసారం నడుచుకుంటే మన సర్వ బాధ్యతలు వారే వహించి రక్షిస్తారు. కొన్ని ఉదాహరణలు:

2019 లో ఒక సాయంత్రం గొలగమూడి నుండి చెన్నైకి రావడానికి వేణుగోపాల్ గారి కారులో బయలుదేరుతూ భగవాన్ వెంకయ్య స్వామి వారి మందిరంలోకి వెళ్లి మరొక్కసారి నమస్కరించుకోవాలని కారు దిగగా, అక్కడ అవధూత నారాయణస్వామి నన్ను ఆగిపోయి తమతో రమ్మన్నట్లుగా సైగ చేశారు. నాకు ఇష్టం లేకున్నా సార్ / స్వామి ఆదేశం మీర కూడదని ఆ రాత్రికి గొలగమూడి లో ఉండిపోయాను. ఆ రాత్రికే నాకు తేడా చేసి ఒంట్లో బాగోక కళ్ళు తిరగడం మొదలైంది. కానీ సార్ దయవలన, సన్నిధి

ప్రభావం చేత ఒక్కరోజులో కోలుకొని మర్నాటి సాయంత్రం బయలుదేరి చెన్నై చేరుకున్నాను.

ఒకసారి గొలగమూడి వెళ్లేసరికి అమ్మగారు (సార్ ధర్మపత్ని) నెల్లూరులో సుమతి అక్క గారి ఇంట్లో ఉన్నారని తెలిసింది. కానీ వెంటనే వెళ్ళలేకపోయాను. తిరిగి చెన్నై బయలుదేరే సమయానికి, వేణుగోపాల్ గారి కారులో సుఖంగా ప్రయాణించటమా లేక నెల్లూరు వెళ్లి అమ్మగారి ఆశీస్సులు తీసుకుని తర్వాత బస్సులో వెళ్ళటమా అన్న ఆలోచన వచ్చినప్పుడు, బస్సు ప్రయాణానికే సిద్ధపడి అమ్మగారి దర్శనం కోసం నెల్లూరు వెళ్ళాను. చిత్రంగా వేణుగోపాల్ గారు గొలగమూడి నుండి చెన్నై నేరుగా వెళ్లకుండా ఏదో పని మీద నెల్లూరు వచ్చి నన్ను కూడా కారులో ఎక్కించుకొని చెన్నై చేర్చారు.

ఒక ఆదివారం సాయంత్రం గొలగమూడి నుండి గుంటూరు బయలుదేర వలసి ఉంది. కానీ, అమ్మగారు నెల్లూరు నుండి వస్తున్నారని తెలిసి, వారికి ఏమైనా చిన్న చిన్న పనులు ఉంటే చేసి పెట్టిన తర్వాత రాత్రికి ఏదో ఒక బస్సు / ట్రైన్ ఎక్కి గుంటూరు పోవచ్చు లే అని ఆగిపోయాను. అమ్మగారు వచ్చిన తర్వాత "ఈ టైం లో ఆటోలు దొరకవు కదా. మరి నెల్లూరు ఎలా వెళ్తావు" అన్నారు. నాకు తెలిసిన బాడుగ ఆటోల వాళ్లని అడిగినా ఎవరూ

[redacted]

రాలేదు. కానీ నేను కలత పడక, సార్ నాకు ఏదో ఒక arrangement చేస్తారు. ఒకవేళ అలా కాకుంటే రాత్రికి ఇక్కడే ఉండిపోయి ఉదయం బయలుదేరి పోవచ్చు అని నింపాదిగా ఉన్నాను. ఇంతలో చిత్రాతి చిత్రంగా వేణుగోపాల్ గారి పెద్దబ్బాయి సాయి వచ్చి రాత్రి ఒంటిగంటకు నెల్లూరు రైల్వే స్టేషన్ కు కారులో వెళుతున్నానని నేను కూడా రావచ్చు అని అన్నాడు. ఆహా! ఏమి సార్ యొక్క అద్భుత లీల, కరుణ.

"వాళ్ళుండే దాన్నిబట్టి కదయ్యా మనం ఉండేది అని అన్నారు కదా" శ్రీ స్వామి.

## శ్రీ సుబ్బరామయ్య సార్ లేఖలు

20-12-1999 న సాయి శివకి: నిష్కామకర్మ ఎలా చేయాలో శ్రీ అనంతాచార్యుల వారి జీవితం చూసి నేర్చుకోవలసినవి

ఓం

గొలగమూడి

02-12-1999

డియర్ సాయిశివ,

[redacted]

[redacted]

శ్రీ అనంతాచార్యులుగారు ఎట్లా నిష్కామకర్మ చేశారో నేను చూడలేదు. కానీ ఒక్క విషయం సత్యం. వారు తన పేషెంట్లను ఇంత ఇస్తేనే వైద్యం చేస్తానని నేటి వైద్యులులాగ చెప్పేవారు కాదు. హుండీ పెడుతారు. వారివారికి భగవంతుడు బుద్ధి పుట్టించినది వేసిపోతారు. ఒక్క రూపాయి మందు తీసుకున్న వారు వంద రూపాయలు వేయవచ్చు, వంద రూపాయలు ఖరీదు గల మందు తీసుకున్నవారు ఒక్కరూపాయి వేయవచ్చు. అసలు తనను తన పిల్లలను పోషించే దాత ఆ భగవంతుడు, గనుక ఆ భగవంతుడు తన చేత చేయించుకున్న వైద్యాన్ని క్షుణ్ణంగా చేయడమే తన కర్తవ్యంగా భావించి చేసారు. ఆ రోజులలో సవరు బంగారు 50 రూ. అలాంటి సమయంలో రోజుకు ౩౦౦రూ హుండీలో వచ్చాయంటే 6 సవర్ల బంగారం. అది ఈనాటి ధరను బట్టి 18,౦౦౦ రూపాయలన్నమాట రోజు రాబడి.

ఇదంతా దాచుకోలేదు. సాయి వలె ఖర్చు చేసేవారు. తేనె, నెయ్యి, పాలు, పండ్లు, ఎండు ద్రాక్ష లాంటివి ఇంటి నిండా వచ్చేవట. అన్నీ పంచేసేవారట. తనకు, తన బిడ్డలకని దాచుకోకుండా అన్ని విషయాలకు భగవంతుని మీద

[redacted]

[redacted]

ఆధారపడి జీవించారు అని మాష్టారు చెపితే మాకు తెలిసింది. ఈ విషయాన్ని శ్రీ కృష్ణమాచార్యుల శిష్యులు వ్రాసిన ఒక గ్రంథంలో చదివాను. అలా నిష్కామ కర్మను త్రికరణ శుద్ధిగా ఆచరించబట్టే శ్రీ సాయినాధుడు వారికి 15 రోజులు పాటు భౌతిక దర్శనం ప్రసాదించారు.

“వాళ్ళుండే దాన్ని బట్టి గదయ్యా మనముండేది” అక్షరాల పరమ సత్యం. ప్రతి ఒక్కరికి అన్ని కాలాలయందూ వర్తిస్తుంది. మనం ఫ్రెండ్స్ అనే భావంతో మనలను బురదలోకి దింపేవారితో స్నేహం చేయడం చాలా అవివేకము. మంచి సహవాస మయితే పది రూపాయలిచ్చి కొనుక్కో. చెడు సహవాసమయితే పది రూపాయలిచ్చి వదిలించుకోమని ఊరక చెప్పారా. విమర్శలు తగవని సాయి చెప్పినా మనం లెక్క చేయకుండా వింటుంటే ఆ మలినం మనకు చుట్టుకోకుండా పోతుందా? కనుక చాలా జాగ్రత్తగా ఉండాలి. అసలు లోకం ఎట్లా పోతే మనకేమి. మనం లోకాన్ని ఉద్ధరించగలమా? మన కర్తవ్యం మనం చేసుకుపోతే చాలు. వాదాలు, వంతులకు దూరంగా ఉండడం నేర్చుకోవాలి. ఒకటి రెండు మాటలే చెప్పాలి కానీ మన వాదాలు వంతులతో ఏమీ తెల్లవారదు.

[redacted]

[redacted]

"మైసూరు మహారాజు కనిపిస్తే ................." నిజమే కదా! వారు పరమ దయామయులే. ఆ దయను మనం అందుకొని నిలుపుకునే స్థితిలో ఉండవద్దా. కరెంటు ఉంది, దాని నుండి వెలుగు పొందాలంటే వైరింగు, స్విచ్, బల్బు అన్నీ సరిగా ఉండవద్దా, అంతే. సాయి దయామయుడే – అందరినీ ఉపాసనీ బాబా లాగా తీసుకు వచ్చి ఎనిమిది రోజులు నడిచినా ఎనిమిది కిలోమీటర్లు నడవలేనట్లు చేసారా! ఆధ్యాత్మికత అనేది ఇరుపక్షముల పొందికతో రావలసిందే కానీ, ఏక పక్షం కాదు. మనకు పుణ్యం సున్న అయినప్పుడు వారెంత ఇచ్చినా నిలుపుకోలేము...... మాంసం పొందిన బ్రాహ్మణుడు దాన్ని నీటిలో పారేసినట్లు. మహాత్ముల దర్శనానికి పోయిన వారందరికీ ఒకే ఫలితమొస్తుందా? కొందరికి ఆ మహనీయుని చూడగానే సంతత ధారగా కన్నీరు కట్టలు తెంచుకుంటాయి. కొందరికి రోమాంచితము, కొందరికి ఇంకా కాస్త స్వీటు పెట్టకుండా ఉంచుకున్నారే అని, మరికొందరు ఈ సిగరెట్టు త్రాగే స్వామి దగ్గరకా మనం రావడం అని అనిపించడం లేదా? కరెంటు అక్కడ ఉంటే దానిని తీసుకునే శక్తి, ప్రకాశించే శక్తి బల్బుకు ఉండాలి. ఒకటి 80 volts మరొకటి 120

[redacted]

[redacted]

volts కనుకనే భగవద్గీత అంతా మన ప్రయత్నానికే ప్రాధాన్యం ఇచ్చింది. అలాగే యోగవాశిష్టం. భగవంతుడు మనకు చదువుకునే ప్రాప్తమిచ్చి చదువుకోమంటే భగవంతుడు ఇచ్చిన ఆ పని మాని నిరంతరం భజన చేస్తానంటే ఆయన ఏమి చేస్తాడు. ఆయన సంకల్పాన్ని నెరవేర్చాలి. అది మన ముఖ్య కర్తవ్యం. అది పోతే అన్నీ పోయినట్లే. మహనీయులు మన అర్హతతో సంబంధం లేకుండానే అనుగ్రహిస్తారు. కానీ మనం మన అర్హత ఉన్నవరకే దానిని దక్కించుకుంటాము.

"ఇంద్రియాణాంహి చరతాం యన్మనోను విధీయతే
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావ మివాంబసీ"

గాలిచేత పడవ యొక్క వేగం తగ్గిపోయినట్లు ఇంద్రియములలో చలించు మనసు యొక్క ప్రజ్ఞ హరించబడును అన్నారు.

ఆకలికి అన్నం కాని చిరుతిండి కాదు. చిరుతిండి జిహ్వాచాపల్యం వలన తింటాము. అది ఎంతమేరకు పొతే అంత లక్ష్యశుద్ధి కుదురుతుంది. మనలో జరిగే ప్రతీ భావస్పందనకూ కొంత శక్తి ఖర్చవుతుంది. చిరు తిండ్ల


[redacted]


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాష్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

[redacted]

వారికి శక్తంతా దానికే ఖర్చవుతుంది. ఇక లక్ష్యం కొరకు చేసేదేముంది. నిజంగా లక్ష్యశుద్ధి గలవారికి చిరుతిండ్ల విషయం గుర్తేరాదు.

మానవులకు (1) బ్రహ్మచర్యాశ్రమము (2) గృహస్థాశ్రమము (3) సన్యాసాశ్రమము (4) వానప్రస్థాశ్రమము (5) ఆశ్రమ ధర్మాలు లేని అతి ఆశ్రయము అని ఉన్నాయి.

భగవంతుడు మనలను ఏ ఆశ్రమంలో ఉంచితే ఆ ఆశ్రమ ధర్మాలు పాటించాలి.

బ్రహ్మచారులు – ఆంజనేయస్వామి వారిని ఆదర్శంగా తీసుకుని అష్టవిధ బ్రహ్మచర్యం వహించాలి. అంతే గాని గృహస్థు ధర్మాలు, వానప్రస్థ ధర్మాలు పాటించరాదు. భగవంతుడు మన నుండి కోరిన విద్యా ప్రావీణ్యం గడించి భగవంతుని ఆ విద్యతో ఆరాధించాలి. అనంతాచార్యుల వలె అందరిలోని పరమాత్మను వారి వలె ఆరాధించాలంటే ముందు విద్యా ప్రావీణ్యం సంపాదించాలి. అన్యచింతలు లేకుండా విద్యాధ్యాసలో ఉంటే అన్నీ అవే వస్తాయి. గృహస్థు గృహస్థుగా ఉండాలి.

[redacted]

[redacted]

భగవంతుడు నిర్దేశించిన పని ఆయనకు తృప్తికరంగా నిర్వహించాలి. పారాయణ, పూజలు చేస్తే మనం ముందుకు పోతామని కఠినంగా శరీరాన్ని కష్టపెట్టరాదు (ఆంధ్ర యోగులు అను గ్రంథంలో మాణిక్య ప్రభు శిష్యురాలు దిగంబర యోగిని చెపుతారు).

దీన్ని మాష్టరు గారు ఆచరించి చూపారు. తాను టిఫిన్ తినకుంటే అమ్మగారు తినరని నిత్యం ఇడ్లీ తినేవారు. మాష్టరు గారి ఉచ్ఛిష్టం అని అమ్మగారు నిత్యం రెండు ఇడ్లీలు స్వీకరించేవారు. అంతేకానీ సాయిని మెప్పించాలని నిరాహారి కాలేదు. మనం కఠిన నియమాలు పెట్టుకొని శరీరం శుష్కింప చేసుకుంటే సాయి మెచ్చుకుంటారా? అతిగా తినవద్దన్నారు కాని నిరాహారులు కమ్మనలేదు. గృహస్థుగా తన విధి నిర్వహించాలి. అదీ సాయి మెచ్చుకునేటంతగా చేయాలి. గృహస్థు - సన్యాసి ధర్మాలు పాటిస్తానంటే సరిపోతుందా? ఇంట్లో అందరినీ భగవంతుని రూపాలుగా చూస్తాను, సేవిస్తాను అని నిత్యం ప్రమాణం చేయడమే “త్వమేవ మాతాచ పితాత్వమే....” అన్న ఆరతి పాటలోని అర్థం. అలా చేయాలి, సేవించాలి గాని పాట మాత్రం పాడి గృహ నిర్వహణలో లోపం చేస్తానంటే

[redacted]

సాయి ఏనాడైనా ప్రశ్నించరా? ఎదురుగా వచ్చి ప్రశ్నించకున్నా గాని ఆ లెక్క అలాగే ఉంటుంది బాకీ పడి.

నీవు చక్కగా చదువుకుని తల్లిదండ్రులను సుఖపెట్టాలి. తల్లిదండ్రుల రూపాలలో సాయి ఉన్నారని నిరంతరం గుర్తు పెట్టుకోవాలి. నిత్యం పూజ, పారాయణ వీలైనంత వరకు చెయ్యి. నీవు చక్కగా చదవడం సాయికి చేసే పూజ అవుతుంది. అదే నిజమైన పూజ. అలా ఆర్జించిన విద్య ద్వారా అనంతాచార్యులు చేసినట్లు నిష్కామకర్మ చెయ్యి. ప్రతి విషయం మాష్టారు చక్కగా బోధిస్తారు. ఆయన వాణి విని చూడు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్ధిస్తూ

మీ

పెసల సుబ్బరామయ్య

********* సద్గురు దేవా శరణం శరణం *********